రాబోయే ఎన్నికల్లో వైసీపీ ఓటమి ఖాయం

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉల్లం

విశాలాంధ్ర - విశాఖ : 2024 ఎన్నికల్లో వైసీపీ ఓడిపోవడం ఖాయమని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉల్లం నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. ఆయన కనీసం ప్రతిపక్ష నేతగా ఉంటారన్నది కూడా అనుమానమేనని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటివరకూ అరె స్టులు, గృహ నిర్బంధాలతోనే పరిపాలన సాగిందన్నారు. ఎన్నడూ లేని విధంగా ఈ నాలుగున్నర సంవత్సరాలలో రోడ్ల మీదకు వచ్చి ప్రజలు ఆందోళనలు చేయని రోజు లేదన్నారు. ఒక పక్క మేన మామ అంటూ విద్యార్థులను, నిరుద్యోగులను, ఉపాధ్యాయులను, రైతులను, అంగన్వాడీ కార్యకర్తలను, మునిసిపల్ కార్మికులను, సర్వ శిక్ష అభియాన్ కార్యకర్తలను మోసగించారని విమర్శించారు. అన్ని రంగాల్లో సమస్యలు తీర్చడంలో విఫలమ య్యారన్నారు. హాస్టళ్లలో చదువుకుంటున్న విద్యార్థులకు మెస్ బిల్లులు, కాస్మో టిక్ ఛార్జీలు, చదువుకోవడానికి పాఠ్యపుస్తకాలు కూడా ఇవ్వలేని దయ నీయమైన పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. ఆడుదాం ఆంధ్ర పేరుతో రాష్ట్ర ప్రజల జీవితాలతో ఆటలాడుతున్నారని, రాష్ట్రంలో 2.6 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పి వాళ్ళు మా వైసీపీ సైన్యం అని చెప్పుకునే గ్రామ వాలంటీర్లు కూడా రోడ్ల మీదకు వచ్చి ఆందోళన చేసే పరిస్థితికి వచ్చిందంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం సాధించిందో అర్థమవు తుందన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేకపోతే ఓటమి ఖాయమని అన్నారు.

జిందాల్ ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: విశాఖ స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం జిందాల్‌తో చేసుకున్న రహస్య ఒప్పందాన్ని తక్షణం రద్దు చేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నగరంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరానికి వెయ్యి రోజులు పూర్తవుతున్న సందర్భంగా కూర్మన్నపాలెం దీక్షా శిబిరం నుంచి పెద్ద ఎత్తున కార్మికులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారం ప్రతినెల 550 కోట్ల రూపాయలను ఫిక్సిడ్ ఖర్చుగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ ఒప్పందం పూర్తిగా స్టీల్ ప్లాంట్‌కు నష్టదాయకమని దీనిని తక్షణం రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. డి.ఆదినా రాయణ మాట్లాడుతూ యాజ మాన్యం మొండిగా స్టీల్ కార్మికులను నూతన వేతనాలు అమలు చేయకుండా అన్యాయం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. నూతన కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కనుక దీనిని పరిష్కరించేంత వరకు యాజ మాన్యంపై ఒత్తిడి తెస్తామని అన్నారు. కార్యక్రమంలో నీరుకొండ రామచంద్రరావు, స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు కెఎస్ఎన్ రావు, యు.రామస్వామి, వైటి దాస్, కారు రమణ, డి.సురేష్ బాబు, రామ్మోహన్ కుమార్, గణపతి రెడ్డి, సిహెచ్ సన్యా సిరావు, ఎస్.రామారావు, జె.రామకృష్ణ, వి.ప్రసాద్ పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో జై కిసాన్ - జై భారత్ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: శ్రీ చైతన్య స్కూలు ఆధ్వర్యంలో జైకిసాన్ - జైభారత్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ సుంకర బుల్లిబాబు పాల్గొని విద్యార్థులకు రైతుల యొక్క ప్రాముఖ్యత, వ్యవసాయం యొక్క ఆవశ్యకత గురించి వివరించారు. రైతే దేశానికి వెన్నెముక అని, రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కార్యక్రమాన్ని అమలు చేయడం హర్షణీయమని అన్నారు. శ్రీ చైతన్య సంస్థల విద్యార్థులు పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక వై జంక్షన్ వద్ద విద్యార్థులు మానవహారంగా ఏర్పడి రైతు సంక్షేమం కోసం మరిన్ని పథకాలు అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ రైతు ప్రగడ సూర్యచక్రం, లక్ష్మి దంపతులను ఏ.జి.యమ్. సురేష్, ఆర్.ఐ. గోపీనాథ్, ప్రిన్సిపల్ మాణిక్యాలరావు ఘనంగా సత్కరించారు. ఏజీఎం సురేష్, ఆర్.ఐ. గోపీనాథ్, ప్రిన్సిపాల్ మాణిక్యాలరావు మాట్లాడుతూ రైతు సంతోషంగా ఉన్నప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, విజయ్, లోవేష్, వేణి ప్రియ, కల్పన, గౌరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలకు మొబైల్ పింక్ టాయిలెట్స్ ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ నగరంలో మహిళల కొరకు ప్రత్యేకంగా మొబైల్ పింక్ టాయిలెట్లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. బుధవారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో రెండు మొబైల్ పింక్ టాయిలెట్స్‌ను డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, వైసీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు లతో కలిసి ప్రారంభించారు. జీవీఎంసీకి చెందిన రెండు బస్సులను సుమారు రూ.11.5 లక్షల వ్యయంతో మొబైల్ పింక్ టాయిలెట్లుగా ఆధునీకరించడం జరిగిందని తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా "స్వచ్ఛ విశాఖే" లక్ష్యంగా టాయిలెట్ 2.0 చాలెంజ్‌లో భాగంగా 20 టాయిలెట్లను విశాఖ నగరంలో ప్రత్యేకంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ఏ.ఎం.ఓ.హెచ్ కిషోర్, పర్యవేక్షక ఇంజనీర్ (మెకానికల్) కృష్ణారావు, కార్య నిర్వహణ ఇంజనీర్ దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

గీతంలో అధునాతన జిమ్నాజియం ప్రారంభం

విశాలాంధ్ర - మధురవాడ: గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం విద్యార్థులకు శారీరక వ్యాయామం ప్రాధా న్యతను తెలియజేస్తూ కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన అధునాతన వ్యాయామ శాల(జిమ్నాజియం)ను బుధవారం బాక్సింగ్‌లో అర్జున అవార్డు గ్రహీత జయరామ్‌తో కలిసి గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ ప్రారంభించారు. విద్యార్థులు మానసిక శ్రమతో పాటు శారీరక శ్రమ అవసరమని తద్వారా ఒత్తిడులను దూరం చేసుకోవచ్చునని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో గీతం ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖర్, గీతం క్రీడా విభాగం డైరక్టర్ డాక్టర్ యు.విజయకుమార్, వివిధ విభాగాల డైరక్టర్‌లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రం

విశాలాంధ్ర - భీమిలి: ఒకపక్క అంగన్వాడీలు, మరోపక్క పారిశుధ్య కార్మికులు, ఇంకోపక్క సమగ్ర సర్వశిక్ష అభియాన్ ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులు, ఇప్పుడు వాలంటీర్లు రోడ్డుమీదకు వచ్చి మాకు న్యాయం చేయండి అని కదం తొక్కుతున్నారంటే దేనికి సంకేతమని రాష్ట్ర ప్రభుత్వాన్ని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ప్రశ్నించారు. భీమిలి టీడీపీ కార్యా లయంలో గంటా నూకరాజు మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు, ధర్నాలు చేస్తున్నారంటే ప్రభుత్వం తప్పిదం కాదా..? అని ప్రశ్నించారు. అధికారంలోకి రాకముందు అడ్డగోలుగా వాగ్దానాలు చేశారన్నారు. అప్పులు చేసి సంక్షేమం పేరిటా పేద, మధ్యతరగతి ప్రజలకు కుచ్చుటోపి పెట్టడం తప్ప ఎటువంటి న్యాయం లేదని అన్నారు.

సెయింట్ ఆన్స్ పాఠశాలపై ఆరోపణలు అవాస్తవం

విశాలాంధ్ర - వి.మాడుగుల: ఈ ఏడాది స్కూల్ డే సందర్భంగా పాఠశాల యాజమాన్యం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అయితే విద్యార్థుల నుండి సాంస్కృతిక కార్యక్రమాల పేరుతో సొమ్ము వసూలు చేశారని వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదంటూ పాఠశాల యాజమాన్యం ఖండించారు. నిరుపేద పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు అతి తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యా బోధన అందించడం జరుగుతుం దన్నారు. ఈ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని తెలిసి అనేకమంది పిల్లలు చేరుతుండడంతో ఈ పాఠశాల పరువు తీసేందుకు తప్పుడు ప్రచారాలు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలుపుతున్నారు.

క్రీడల్లో ప్రతిభ వెలికితీసేందుకే ఆడుదాం ఆంధ్రా

విశాలాంధ్ర - చింతపల్లి: మారుమూల ప్రాంత యువతలో క్రీడా ప్రతిభను గుర్తించడమే ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల కార్యక్రమ లక్ష్యమని కిటుముల పంచాయతీ సర్పంచ్ గెమ్మెల రమణమ్మ అన్నారు. ఆ పంచాయతీలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు బుధవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమం వలన మారుమూల ఉన్న ప్రతిభగల క్రీడాకారులను గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. ఈ క్రీడల వలన శారీరకంగా, మానసికంగా దృఢత్వంతో పాటు మెరుగైన ఆరోగ్యం పొంద వచ్చున్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివ, వార్డు సభ్యులు దేవుడు బాబు, పార్టీ సీనియర్ నాయకులు వనము పోతురాజు, సుర్ల అప్పారావు, సన్యాసిరావు పాల్గొన్నారు.

అచ్యుతాపురం: క్రీడాకారులలో దాగివున్న ప్రతిభను గుర్తించడానికే ఆడుదాం ఆంధ్ర పోటీలను సీఎం జగన్మోహన్ రెడ్డి నిర్వహిస్తున్నారని యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు అన్నారు. బుధవారం అచ్యుతాపురంలో ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు, మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార వర్మతో కలిసి పండగ వాతావరణంలో ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి సంక్షేమం, అభివృద్ధితో పాటు క్రీడలలో కూడా రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలపాలని ఆడుదాం ఆంధ్ర పోటీలను నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు , అధికారులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాలకు అనుగుణంగా బ్యాంకర్లు సేవలందించాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా బ్యాంకర్లు ప్రజలకు సేవలందించాలని, రుణ మంజూరు ప్రక్రియలో సులభతర విధానాలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన జిల్లా సమీక్షా సమావేశం జరిగింది. స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు, ఇళ్ల నిర్మాణాలకు రుణ మంజూరు ప్రక్రియ, సిబిల్ స్కోర్ విధానం, కిసాన్ క్రెడిట్ కార్డుల పంపిణీ, స్త్రీనిధి రుణ ప్రక్రియ తదితర అంశాలపై సమీక్షిం చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పాలసీ విధా నాలకు అనుగుణంగా బ్యాంకర్లు వ్యవహరించాలని, ప్రజలకు సులభతర రీతిలో సేవ లందించాలని పేర్కొన్నారు. ప్రధానంగా స్వయం ఉపాధి యూ నిట్లు స్థాపిం చుకునే వారికి, జగనన్న పేదలందరికీ ఇళ్లు, టిడ్కో పథకంలో భాగంగా నిర్మాణాలు చేపట్టే లబ్ధిదారులకు సంపూర్ణ సహ కారం అందించాలని సూచించారు. సమావేశంలో భాగంగా నాబార్డు రూపొందించిన పొటెన్షియల్ లింక్డు క్రెడిట్ ప్లాన్ బుక్‌ను కలెక్టర్, ఇతర అధికారుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. సమీక్షా సమావేశంలో ఎల్.డి.ఎం.శ్రీనివాసరావు, ఆర్.బి.ఐ. ప్రతినిధి ఊర్మిళ, నాబార్డు డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ మేనేజర్ సమంత్ కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వం దిగొచ్చే వరకు అంగన్వాడీల పోరాటం

విశాలాంధ్ర - పెందుర్తి: అంగన్వాడీల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం ఆగదని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వేతనాల పెంపు, గ్రాట్యుటి, పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం సమ్మె చేస్తున్న అంగన్వాడీలు బుధవారం ఉదయం పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఇల్లు ముట్టడికి యత్నించారు. పడాల రమణ ఆధ్వర్యంలో వందలాదిమంది అంగన్వాడీలు పెందుర్తి కూడలి నుండి రాంపురంలో గల అదీప్ రాజ్ ఇంటి వరకు భారీ ర్యాలీగా వెళ్లారు. అయితే ఎమ్మెల్యే ఇంట్లో లేకపోవడంతో ఆయన సోదరుడు అజయ్ రాజ్‌తో మాట్లాడి అంగన్వాడీల సమ స్యలను వివరించారు. అక్కడ అంగన్వాడీ కార్య కర్తలు, ఆయాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పడాల రమణ మాట్లా డుతూ జీతాల పెంపు, పెన్షన్, రిటైర్మెంట్ బెని ఫిట్స్‌పై ఎన్నికల్లో హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు మొహం చాటేసారని విమర్శిం చారు. కార్యక్రమంలో అంగన్వాడి సం ఘాల నాయకులు దేవి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ: ప్రభుత్వంతో జరిపిన చర్చలు విఫలం కావడంతో అంగన్వాడీలు పోరాటాన్ని

ఉధృతం చేశారు. బుధవారం అరకు ఎమ్మెల్యేల చెట్టి ఫాల్గుణ కార్యాలయాన్ని ముట్టడించి ఆందో ళనతో హోరెత్తించారు. ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతోపాటు ఇతర అంగన్వాడీ సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించే వరకూ సమ్మెను విరమించబోమని అంగన్వాడీ వర్కర్స్ అండ్ వెల్ఫేర్ యూనియన్ అల్లూరి జిల్లా అధ్యక్షురాలు డి.నాగమ్మ, యూని యన్ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మి, వెంకట లక్ష్మి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నాగమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం చర్చల పేరుతో అంగ న్వాడీల సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందని మండి పడ్డారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అందుబాటులో లేరని కార్యాలయ సిబ్బంది తెలిపినా ఎమ్మెల్యే వచ్చేంత వరకూ వేచి ఉంటామని అక్కడే బైఠాయించి నినాదాలు చేశారు. ఈ నిరసనల్లో యూనియన్ ప్రాజెక్ట్ నాయకులు నిర్మల, భారతి, భవాని, సీత పాల్గొన్నారు.

యస్.రాయవరం: తమ సమస్యలు పరిష్కరిం చాలంటూ అంగన్వాడీ కార్యకర్తలు గత కొద్ది రోజులుగా చేస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు ఇంటిని ముట్టడించారు. అడ్డరోడ్డు జంక్షన్ నుండి అంగన్వాడి కార్యకర్తలు ర్యాలీ ప్రారంభించారు. కొరుప్రోలు గ్రామంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్దకు వచ్చే సమయంలో ఎమ్మెల్యేను పోలీసులు అడ్డగించే ప్రయత్నం చేశారు. అయితే అంగన్వాడి కార్యకర్తలు ముందుకు వెళ్లి ఎమ్మెల్యే ఇంటి ముందు నిరసన తెలియజేశారు. తమ సమస్యలను తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే గొల్ల బాబురావు విజయవాడ వెళ్లడం జరిగింది. అయితే నిరసన చేసిన

అనంతరం మధ్యాహ్నం అంగన్వాడి కార్యకర్తలు తిరిగి వెళ్లడం జరిగింది. నక్కపల్లి సిఐ జి.అప్పన్న, ఎస్ఐ పొన్నాడ ప్రసాదరావు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.అప్పలరాజు, ఎం. సత్యనారాయణ అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో- అనకాపల్లి: అంగన్‌వాడీలు ఎన్నో ఏళ్ల నుండి ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడం లేదని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కోన లక్ష్మణ

అన్నారు. అంగన్వాడీలు తమ సమస్యలపై 16 రోజుల నుండి ఆందోళన చేస్తున్నా ప్రభుత్వ మొండి వైఖరిగా వ్యవహరిస్తుందని దీనికి నిరసనగా బుధవారం అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు బీశెట్టి సత్యవతి ఇంటిని, మంత్రి అమర్నాథ్ కార్యాల యంను అంగనవాడిలు ముట్టడించి ఎంపీకి వినతి పత్రం సమర్పించారు. అంగన్వాడీలకు మద్దతు తెలిపి ఈ సందర్భంగా కోన లక్ష్మణ మాట్లాడుతూ అంగన్వాడీలకు వేతనం, గ్రాట్యుటీ ప్రకటించకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు శంకర్, కోటీశ్వ రరావు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు వై.ఎన్. భద్రం, ఐఎఫ్‌టీయూ నాయకులు కోన మోహన్, అంగన్‌వాడి సంఘం నాయకులు నాగ శేషు, కాసులమ్మ, కృష్ణ వేణి, కొండమ్మ పాల్గొన్నారు.

పరవాడ: అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు దళాయిపాలెంలోని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీవ్‌రాజ్ క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గేటు ముందు బైఠాయించి నినాదాలు చేసారు. డిమాండ్ల పరిష్కారం కోసం 16 రోజులుగా నిరసన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం మొండి వైఖరిని వీడకపోవడం దారుణమన్నారు. ఇప్పటికే

పలుమార్లు చర్చలకు పిలిచి అవమా నించడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ప్రభుత్వం మొండి వైఖరి వీడకపోతే అంగన్వాడీల కుటుంబ సభ్యులతో కలిపి పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారా యణ, యూనియన్ సభ్యులు సిహెచ్ దేవి, జి.అమ్మాజీ, వరలక్ష్మి, వెంకటి, లక్ష్మి, పార్వతి, భవాని, కనక లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హైవే రోడ్డు మరమ్మతులు చేపట్టండి

జీవీఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ

విశాలాంధ్ర - పీఎం పాలెం: జీవీఎంసీ పరిధిలో పీఎం పాలెం నుండి షీలా నగర్ వరకు నేషనల్ హైవే రోడ్డు మరమ్మతు పనులతో పాటు, పలు చోట్ల బిటి రోడ్డులను వేయాలని జీవీఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ ఇంజినీరింగు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన పీఎం పాలెం నుండి షీలానగర్ వరకు నేషనల్ హైవే రోడ్డును జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ ప్రభాత్ రంజన్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వెంకోజి పాలెం నుండి డైరీ ఫారం వరకు నేషనల్ హైవే రోడ్డు మరమ్మతులకు గురైనందున ఒక పొర తారు రోడ్డును వెంటనే వేసే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పీఎం పాలెం నుండి షీలా నగర్ వరకు నేషనల్ హైవే రోడ్డు మరమ్మతులతో పాటు ఒక పొర తారు రోడ్డు వేసేందుకు, అలాగే హనుమంతువాక జంక్షన్ లో ఫ్లై ఓవర్ నిర్మించేందుకు నేషనల్ హైవే అధికారుల ద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు శ్యాంసన్ రాజు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎం.దామో దరావు, జోనల్ కమిషనర్లు కనకమహాలక్ష్మి, ఆర్జీవి కృష్ణ, కార్యనిర్వాహక ఇంజనీర్లు శాంతిరాజు, తారా ప్రసన్న, మత్స్యరాజు, ఉపకార్య నిర్వహణ ఇంజనీరు వంశీ తదితరులు పాల్గొన్నారు.

హంస వాహనంపై వెంకన్న తిరువీధి

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలో ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై వేంచేసియున్న శ్రీ కలికి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా బుధవారం స్వామివారి ఉత్సవ మూర్తులకు హంస వాహనంపై తిరువీధి సేవ జరిగింది. శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారిని హంస వాహనంపై గోదాదేవి అమ్మవారిని పల్లకిలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, పలువురు భక్తులు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సు కోసం సీపీఐ మరిన్ని పోరాటాలు

విశాలాంధ్ర - గాజువాక: సీపీఐ 99వ వ్యవస్థాపక దినోత్సవం ఉక్కునగరంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఆదినారాయణ హాజరై పతాకావిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ సీపీఐ గత 98 సంవత్సరాలుగా ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేస్తోందన్నారు. ప్రజలతో మమేకమై ప్రజల కోసం పనిచేస్తూ ఎన్నో ఉద్యమాలు చేసిందన్నారు. స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోవడంలో సిపిఐ పార్టీ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి తాండ్ర కనకరాజు, యూనియన్ అధ్యక్షులు రావు, జి.బోస్ బాబు, డొక్కా నరసింహారావు, కే.రాజబాబు, ఎం.త్రినాథం, బిఎస్‌వి వరప్రసాద్, ఎన్ఎస్‌వి రావు, కొటేష నాయక్, మోహన్ బాబు, ప్రసన్న కుమార్, మురళీకృష్ణ, సలాది శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కారం

విశాలాంధ్ర - ఆనందపురం: ఎన్నో ఏళ్ల నుండి ఉన్న కాలువకు మోక్షం లభించింది. వివరాల్లోకి వెళ్తే ఆనందపురం జంక్షన్ పాత బ్రిడ్జి వద్ద కాలువ కొన్ని సంవత్సరాలు నుండి పనులకు నోచుకోలేదు. చిన్నపాటి వర్షం కురిసిన వెంటనే వర్షాధార నీరు చిన్న కాలువ ద్వారా రోడ్డుపై నుంచి ప్రవహిస్తూ జంక్షన్‌లో ఉండే ఇంటి నివాసాల్లోకి ప్రవహించేది. ఎస్సీ కాలనీ వేములవలస గ్రామంలో చెరువును తలపించేలా ఉండేది. ఈ కాలువకు మరమ్మతులు చేసి పైపులు అమర్చి శరవేగంగా పనులు పూర్తి చేశారు. దీంతో ట్రాఫిక్ సమస్యకు ఉపశమనం కలిగిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్‌పై అవగాహన

విశాలాంధ్ర - జి.మాడుగుల: మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని సీఐ రమేష్ హెచ్చరించారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆటో, జీపు డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా హాజరైన డ్రైవర్లతో సిఐ రమేష్ మాట్లాడుతూ వాహనాలు నడిపే వారు జాగ్రత్తగా నడపాలని ప్రతీ ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనం యొక్క రికార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, జీప్ యూనియన్ నాయకులు, డ్రైవర్‌లు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరు డివిజన్ సబ్ కలెక్టర్‌గా నియమితులైన

పి.ధాత్రి రెడ్డి బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఓటరు జాబితా సవరణలో భాగంగా, పాడేరు నియోజకవర్గ పరిధిలో అందిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రోటోకాల్ పాటించని అటవీశాఖ అధికారులు

విశాలాంధ్ర - డుంబ్రిగుడ: అంజోడా సిల్క్ ఫారం ప్రారంభించడానికి మండల స్థాయి ప్రజాప్రతినిధులకు పిలుపు లేకపోవడంతో అటవీ శాఖ అధికారులు తీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళతామని స్థానిక ఎంపీపీ బాకా ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మలు అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ మండలంలోని కొర్రాయి పంచాయతీ శాంతినగర్ సమీపంలోని అంజోడా సిల్క్ ఫారం అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని నిర్మాణాలు పూర్తి చేసి వాటిని ప్రారంభించడానికి కనీసం అరకు శాసనసభ్యులకు గాని, మండల స్థాయి ప్రజా ప్రతినిధులకు గాని ఎటువంటి సమాచారం లేకుండా అటవీ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. కార్యక్రమంలో వైసీపీ మండల సీనియర్ నాయకులు సింహాచలం, గణపతి, మండల వైసీపీ మండల అధ్యక్షులు మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE SPECIAL MAGISTRATE-VII AT VISAKHAPATNAM
C.C. No. 1503/2022

Between:
Sivarathri Moda Venkata Shankar Santosh ...Complainant
And:
Parimi Karuna ...Accused
To
Accused:
Smt. Parimi Karuna,
W/o. PVVS. Prashaath, Flat.No. 303, Sefora Apartments, Balayya Sastri Layout, Visakhapatnam - 530013.

PROCLAMATION REQUIRING THE APPEARANCE OF ACCUSED

Whereas, the above-named complainant has filed the above matter against you for the offence punishable under Section 138 of N.I. Act. You have entered your appearance in the above matter by engaging an Advocate and trial has been commenced in the above matter is posted for Sec 313 Crpc examination, you have been continuously absent and there was no representation on your behalf. The Honourable court has also issued NBW against you on Dt:20-09-2023. This proclamation is made as directed vide order Dated:14-11-2023 by the honourable Court. Therefore, you are hereby required to appear before the honourable Court on **18-01-2024** at **10:30 a.m.,** failing which you will be treated as an Absconder and the matter will be proceeded further in your absence.

(BY ORDER OF THE COURT)
G.KOMAL PRAVEEN, Advocate
Gandhinagar, 6th Street, S.Kota-535145
Vizianagaram.

రూ.3 కోట్లతో అప్పన్న ఘాట్ రోడ్డు

రూ.84 లక్షలతో సింహగిరిపై తిరునామాలు దేవాదాయశాఖకు ప్రతిపాదనలు

విశాలాంధ్ర-గోపాలపట్నం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరహాలక్ష్మీనృసింహ స్వామి దేవస్థానంకు రూ.3 కోట్లతో అప్పన్న ఘాట్ రోడ్డు, రూ.84 లక్షలతో సింహగిరిపై తిరునామాలు దేవాదాయ శాఖకు ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్న పలు ప్రాజెక్టులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సింహచలం దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తిని పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు ఈవోని కలిసి పలు అంశాలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. దేవస్థానంలో మూడుకోట్లతో చేపట్టనున్న ఘాట్ రోడ్ త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే సింహగిరిపై తక్షణమే తిరునామాలు ఏర్పాటు చేయాలని, అదే విధంగా వివిధ మార్గాల్లో స్వాగత ద్వారాలు, కళ్యాణ మండపాలు ప్రారంభోత్సం చేయాలని కోరారు. దీనిపై ఈవో సానుకూలంగా స్పందించారు.

ఘాట్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేసి దేవాదాయశాఖ అనుమతికి పంపించామని శ్రీనుబాబుకు చెప్పారు. అక్కడ నుంచి అనుమతులు రాగానే పనులు ప్రారంభి స్తామన్నారు. అలాగే జీఆర్‌టీ సహకారంతో రూ.84లక్షలతో త్వరలో తిరునామాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఈవో తెలిపారు. కళ్యాణ మండపాల ప్రారంభం, స్వాగత ద్వారాలు వీలైనంత త్వరగా ఏర్పాటు చేయనున్నట్లు, పెండింగ్ ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేస్తామని ఈవో చెప్పారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - నర్సీపట్నం: అధికారంలోకి వస్తే "ప్రతీ నెలా 1వ తేదీన జీతాలు, మెరుగైన పిఆర్సి, సకాలంలో డిఏలు, ఉద్యోగ, ఉపాధ్యాయులతో స్నేహపూరిత వాతావరణం" 2019 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చెప్పారని కానీ ప్రస్తుతం దీనికి భిన్నంగా ఉందని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి, సహా అధ్యక్షురాలు గాయత్రి అన్నారు. ప్రతీనెలా సకాలంలో జీతాలు ఇవ్వక ఇబ్బందులు పడుతున్నామన్నారు. సెప్టెంబర్ 2023 నాటికి అన్ని బకాయిలు చెల్లిస్తామని మంత్రివర్గ ఉపసంఘం, ఆర్థిక శాఖ అధికారులు ఇచ్చిన హామి ఈనాటికి నెరవేరలేదన్నారు. ఫలితంగా 18వేలకోట్లకుపైగా ఆర్థిక బకాయిలు ఉద్యోగులకు చెల్లించవలసి వస్తున్నదన్నారు. ఒక పక్క సాక్షాత్తు ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఆర్థిక పరిస్థితి మెరుగైందని చెబుతుండగా, ఆర్థిక శాఖ అధికారులు మాత్రం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెబుతుండడం హాస్యా స్పదంగా ఉందన్నారు. ఇద్దరిలో ఎవరి మాటలు విశ్వసించాలో ప్రజలకు ఉద్యోగులకు తెలియటం లేదు అన్నారు. ఈనాటికి ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఇవ్వవలసి బకాయిలు పెండింగ్ లోనే ఉంచారని మండిపడ్డారు. బకాయిలు చెల్లింపునకు తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ "పోరుబాట" చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎమ్.చిట్టియ్య, గడ్డినాయుడు, అప్పలరాజు, ప్రసాద్, కేశవరావు, నాగభూషణం, శోభన్, నర్సింగరావు, జంగా వరప్రసాద్, లోవరాజు, నాగేశ్వరరావు, మోహన్ మండలాల నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఐటీడీఏ పీవో

విశాలాంధ్ర - చింతూరు: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐటీడీఏ పీఓ కావూరి చైతన్య సందర్శించారు. ధాన్యం బస్తాలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం బస్తాలు కాటాలు వేయడాన్ని ప్రాజెక్టు అధికారి పరిశీలించారు. బస్తాలు ప్రభుత్వం నిర్దేశించిన 40.600 కిలోగ్రాములు వేసేటట్లు గ్రామ వ్యవసాయ సహాయకులు పర్యవేక్షించాలని అన్నారు.

రైతులతో అక్కడే ఉన్న గ్రామ సర్పంచ్ చింతూరు వారితో దిగుబడుల గురించి, ఎప్పటి వరకు వస్తాయని ఆరా తీసారు. ఎవరు బయట మార్కెట్లకు, దళారులకు వారి ధాన్యం అమ్మవద్దని, ప్రభుత్వం వారు కల్పించిన సౌకర్యం వినియోగించు కోవాలని తెలియజేశారు. ప్రాజెక్టు ఆఫీసర్ వెంట వ్యాసాయ అధికారి డి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఘనంగా రాములవారి రాపత్తు ఉత్సవం

విశాలాంధ్ర - ఎటపాక: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి అధ్యయనోత్సవాలలో భాగంగా బుధవారం పురుషోత్త పట్నంలోని నమ్మక మండపం వద్దకు భద్రాచలం శ్రీ సీతా రామచంద్ర స్వామి వారు రావలసి ఉండగా ఆలయ ఈవో రమాదేవి నిరాకరించడం జరిగింది. అటువంటి క్రమంలో పురుషోత్త పట్నంలోని ప్రజలందరూ కూర్చొని ఒక నిర్ణయం తీసుకొని వాళ్ల ఊరిలోనే ఉన్న రాముల వారి ఉత్సవ విగ్రహాలను రాపత్తు సేవ లో ఘనంగా రంగవల్లికల మధ్యలో నుంచి టపాసులు పేలుస్తూ జై శ్రీరామ్ అని పలుకుతూ భక్తుల యొక్క నినాదాలతో ఊరేగింపుగా సెయింట్ ఆన్స్ స్కూల్ జంక్షన్ దగ్గర నుంచి వేస్ట్ ల్యాండ్ మీదుగా పురుషోత్తపట్నం రామాలయానికి తీసుకు వెళ్లడం జరిగింది. అనంతరం అక్కడ ఘనంగా స్వామి వారికి పూజలు నిర్వహించి, సంస్కృతిక కార్యక్రమాలను కూడా భక్తుల కోలాహలం మధ్య నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మన భవిష్యత్ కోసమే బాబు షూరిటీ -భవిష్యత్ గ్యారెంటీ

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: రాష్ట్ర భవిష్యత్ కోసమే బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, జీవీఎంసీ స్థానిక కార్పొరేటర్ బొండా జగన్నాధం అన్నారు. బుధవారం జీవీఎంసీ 87వ వార్డు వడ్లపూడి నిర్వాసిత కాలనీలో బాబు షూరిటీ -భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలో రాష్ట్ర అభివృద్ధి సాధ్యమైందని అప్పుల్లో, రౌడీయిజంలో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలబెట్టిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. ఒక్క ఛాన్స్‌తో వచ్చిన వైసీపీ రాష్ట్ర ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తుందని అన్నారు. బంగారు భవిష్యత్ బాబుతోనే సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగడ దానయ్య, దుగ్గపు రాజేంద్ర ప్రసాద్, సంద్రన సూరిబాబు, మజ్జి పద్మ, మాటూరి రాము, కర్రీ కృష్ణ, కోన నూకరాజు, కోన జగదీశ్, ఐటిడిపి ఇంచార్జ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీతో పేదలకు భరోసా

విశాలాంధ్ర - విశాఖ సిటీ: బీఎస్పీ అంటే 'సామాన్యుల, పేదల భరోసా' అని ఆ పార్టీ విశాఖపట్నం జిల్లా ఇన్చార్జి, విశాఖ దక్షిణ నియోజకవర్గం కన్వీనర్, న్యాయవాది కదిరి రాము నిర్వచించారు. విశాఖపట్నంలోని వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో విశాఖపట్నం జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో న్యాయవాది కదిరి రాము సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత కదిరి రాము మాట్లాడుతూ ఈ దేశంలో మధ్య తరగతి, సామాన్య, పేదల కడగండ్లు తుడిచి, వారి తలరాతలు మార్చే ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని కొనియాడారు. పేదలకు కావాల్సింది పథకాలు కాదని, పదవులని, రాయతీలు కాదని, రాజ్యాధికారం కావాలని నిలదీశారు. పేదలను ప్రజా ప్రతినిధులు గాను, సామాన్యులను శాసన కర్తలగాను, మధ్యతరగతి ప్రజలను అన్యాయాన్ని ప్రశ్నించే సామాజిక శక్తులు గాను మార్చే రాజకీయ వేదిక బీఎస్పీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ పి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరణం తిరుపతిరావు, కార్యదర్శి పెదపెంకి శివ ప్రసాదరావు, విశాఖపట్నం అధ్యక్షుడు బోని కృష్ణ, జిల్లా మహిళా అధ్యక్షురాలు పెద్దాడ మహాలక్ష్మి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దివకాల గంగరాజు, భీమునిపట్నం నియోజకవర్గం ఇన్చార్జి పొట్టి రజినీకాంత్, గాజువాక నియోజకవర్గం అధ్యక్షుడు సవరాల రమేష్, పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షుడు ఆరుగుల ధనుంజ యరావు, పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జి అతికంశెట్టి రామ చంద్రరావు, పెందుర్తి నియోజకవర్గం అధ్యక్షులు బంగారి రమణ, ఉపాధ్యక్షుడు కనితి దేముడు, మానవ హక్కుల ప్రతినిధులు యస్.ఈశ్వర రావు,సనపల సత్యవతి, కల్లేపల్లి మహాలక్ష్మి, కందుకూరి మహాలక్ష్మి, వడ్డాది తారక లక్ష్మీ, వాసుపల్లి ఎల్లాజీ కుమార్, గునాన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

726 కేజీల గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర - సీలేరు: జికేవీధి మండలం సీలేరు సరిహద్దు నుంచి మైదాన ప్రాంతానికి తరలిస్తున్న 726 కేజీల గంజాయిని పట్టుకున్నామని సీలేరు ఎస్సై రామకృష్ణ తెలిపారు. జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా ఆదేశాల మేరకు చింతపల్లి ఏఎస్పీ ప్రతాప్‌శివకిశోర్ నేతృత్వంలో జికేవీధి సిఐ అశోక్ కుమార్ సారథ్యంలో వాహన తనిఖీల్లో భాగంగా సీలేరు టిఆర్‌సి క్యాంపు వద్ద ఈ గంజాయి పట్టుబడిందన్నారు. గంజాయితో పాటు మహారాష్ట్రకు చెందిన లారీ, ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని, మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని తెలిపారు.

రుణాల మంజూరులో లక్ష్యాలను అధిగమించాలి

కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: జిల్లాలో లక్ష్యాల మేరకు రుణాల మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి బ్యాంకు అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన డిసిసి డిఎల్ఆర్ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ. శాఖల ద్వారా లబ్ధిదారులకు సంబంధించిన రుణాలు మంజూరు చేయడంలో అవసరమైన డాక్యుమెంట్ల పట్ల వారికి అవగాహన కల్పించాలన్నారు. అవసరమైన రుణాలను వీలైనంత వేగంగా అందజేసేందుకు కృషి చేయాలన్నారు. గతంలో వారు చేసిన రుణ చెల్లింపులు, బ్యాంకు లావాదేవీలను ప్రామాణికంగా తీసుకోవచ్చన్నారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి రుణాలు కూడా త్వరగా అందజేయాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులతో మాట్లాడాలన్నారు. డి ఆర్ డి ఏ, వ్యవసాయ పశు సంవర్ధక, పరిశ్రమల శాఖల అధికారులు బ్యాంకు అధికారులను సమన్వయం చేసుకుంటూ వారి శాఖకు చెందిన లబ్ధిదారులకు రుణాలు వీలైనంత వేగంగా మంజూరయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అంతకుముందు లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ శాఖల ద్వారా అందజేసిన రుణాలను వివరించారు. ఈ సమావేశంలో నాబార్డ్ ఏజీఎమ్ సమంత్, కన్వీనర్, యు.బి.ఐ. రీజనల్ మేనేజర్ పి.నరేష్, ఆర్బిఐ ఏజీఎం హనుమ కుమారి, మెప్మా పీడీ సరోజినీ, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ప్రసాద్ రావు వ్యవసాయ శాఖ జెడి మోహనరావు ఉద్యానవన శాఖ డిడి ప్రభాకర్ రావు డిఆర్ డిఎ పి.డి. శచీదేవి, మత్స్య శాఖ డిడి ప్రసాద్ రావు, జిఎం డిఐసి శ్రీధర్, వివిధ శాఖల బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరహ లక్ష్మీనృసింహ స్వామివారి హుండీ ఆదాయం రూ.2,06,69,033/- లభించింది. ఈ ఆదాయం 30 రోజులకు గాను భక్తులు స్వామి వారికి ముడుపులు, మొక్కుబడులుగా హుండిలో బంగారం 000-120.500గ్రాములు మిల్లి గ్రాములు, వెండి 10 కేజీల 630 గ్రాములు, యుఎస్ ఏ 195 డాలర్లు, యుఏఈ 200 ధిరమ్స్, ఆస్ట్రేలియా 10, సింగపూర్ 42 డాలర్స్, ఇంగ్లాండ్ 25 పౌండ్స్, మలేసియా 201 రింగెట్స్, ఒమన్ 5.50 రియల్స్, ఒమన్ బైసా 100, సమర్పించినట్లు కార్యనిర్వహణాధికారి శ్రీనివాసమూర్తి తెలిపారు. హుండి లెక్కింపులో దేవస్థానం అధికారులు, సిబ్బంది, జిల్లా దేవాదాయ శాఖ గ్రూప్ టెంపుల్స్ ఈవో, శ్రీహరి, శ్రీవారి సేవా సంస్థలు పాల్గొన్నాయని కార్యనిర్వహణాధికారి తెలిపారు.

పెద్దగెడ్డలో జారిపడి యువకుడు మృతి

విశాలాంధ్ర - హుకుంపేట: మండల కేంద్రంలో గల పెద్ద గెడ్డలో బుధవారం పీతల వేటకు వెళ్లి యువకుడు మృతి చెందాడు. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బారాపల్లి గ్రామానికి చెందిన బోనంగి రవికుమార్ (32) తన స్నేహితుల తో కలిసి హుకుంపేట గెడ్డలో పీతల వేటకు వెళ్లారు. అయితే పీతలను వేటాడుతూ అకస్మాత్తుగా లోతైన ప్రదేశంలోకి జారిపోయాడు. అతని రక్షించడానికి తనతో వెళ్లిన ఇద్దరు స్నేహితులు ఎంతగా ప్రయత్నించినా కష్టతరంగా మారింది. దీంతో రవికుమార్ మునిగి పోయాడు. ఎంతగా వెతికినప్పటికీ ఆచూకీ దొరకలేదు. దీంతో స్థానిక పోలీసు సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది కలిపి ఆచూకీ కోసం గాలించి బుధవారం రాత్రి 7: 36 నిమిషాలకు కారు లైట్లు పెట్టి మృతదేహం వెలికి తీశారు. మృతి చెందిన రవికుమార్‌కు భార్య సుశీల, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. తమ తండ్రి గెడ్డలో పడి మృతి చెందాడని వార్త తెలుసుకొని పిల్లలు తీవ్ర దుఃఖసాగరంలో మునిగిపోయరు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా

విశాలాంధ్ర - ఎటపాక: ఎటపాక మండలం నల్లకుంటలో ఆడుదాం ఆంధ్ర పోగ్రాం కార్యక్రమాన్ని బుధవారం ఎంపిటిసి కంటే రాజు చేతుల మీదుగా ప్రారంభించారు. గన్నవరం, కృష్ణ వరం క్రీడా కారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర అనే ప్రోగ్రాంను భారీగా సక్సెస్ చేయాలని ప్రభుత్వం భావిస్తుందని, ఆడుదాం ఆంధ్రాలో భాగంగా పలు సంస్థలతో ఒప్పందాలు చేసుకుందన్నారు. ఏపీ ప్రభుత్వం మరో రెండు సంస్థలతో కూడా ఒప్పందాలు చేసుకున్నట్లు అధికారులు ప్రకటించారన్నారు. చెన్నై సూపర్ కింగ్స్, ప్రో కబడ్డీ లీగ్, ప్రైమ్ వాలీబాల్ లీగ్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, ఆంధ్ర కోకో అసోసి యేషన్, ఆంధ్ర వాలీబాల్ అసోసియేషన్, ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్, తోను ఒప్పందాలు చేసుకుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ స్వాతి దేవీ, సచివాలయం సిబ్బంది, వాలంటీర్‌లు పాల్గొన్నారు.

94వ వార్డులో అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 94వ వార్డు పరిధిలోని మూడు గుళ్ళ కాలనీ వద్ద పలు అభివృద్ధి పనులను వైసీపీ నగర అధికార ప్రతినిధి యతిరాజుల నాగేశ్వరరావు, పార్టీ నాయకులు తామర్ల నర్సింగరావు, బండి సత్తిబాబు, కంచిపాటి జగదీష్ తదితరులు బుధవారం ఉదయం ప్రారంభించారు. జీవీఎంసీ నిధులు 14.5 లక్షలతో చేపట్టనున్న కాలువలు, కల్వర్టులు నిర్మాణ పనులు ప్రారంభించి నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ జివిఎంసి పరిధిలో గతంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సమపాలల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అందరూ ఆదరించి అభిమానించాలని పిలుపునిచ్చారు

భగవద్గీత కంఠస్థ పోటీలలో సిబాని ప్రతిభ

విశాలాంధ్ర - పాయకరావుపేట: విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత కంఠస్థ పోటీలలో పాయకరా వుపేటకు చెందిన జి.సిబాని రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. ఈనెల 17వ తేదీన అనకాపల్లిలో జిల్లా స్థాయి పోటీలలో ప్రథమ స్థానం కైవసం చేసుకుని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. అలాగే ఈనెల 25వ తేదీన విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో సిబాని ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. ప్రథమ స్థానం కైవసం చేసుకున్న సిబానిని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, కె.ఆర్.జె.శర్మ, రామాల శివ నాగే శ్వరరావు, ఇసరపు నాగ సత్తిబాబు తదితరులు ఘనంగా సన్మానించారు.

అయోధ్య అక్షింతలు పంపిణీ

విశాలాంధ్ర - ఎటపాక: రంపచోడవరం జిల్లా చింతూరు సబ్ డివిజన్ ఎటపాక మండలం 21 పంచాయతీలకు అయోధ్య అక్షింతలు అందజేశారు. పంచాయతీలకు అయోధ్య అక్షింతలు, కరపత్రములు, అయోధ్య మందిర చిత్రపటములు, అక్షింతలు ప్యాకింగ్ చేయటానికి కవర్లు అందజేశారు. గన్నవరం పంచాయతీ బుధవారం గ్రామంలోని మహిళలు విగ్నేశ్వరుని ఆలయంలో అక్షింతలు ఊరేగింపు చేసుకొని కవర్లలో ప్యాకింగ్ చేసి భక్తులకు అందజేశారు.

జనసేన నాయకులు ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర - భీమిలి: ఇటీవలే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నియమించిన జిల్లా కార్యదర్శులు, వార్డు అధ్యక్షులు ప్రమాణ స్వీకారాలు చేశారు. జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో విశాఖ జిల్లా కార్యదర్శిగా మజ్జి శ్రీను, భీమిలి ఇన్చార్జ్ సందీప్ పంచకర్ల ఆధ్వర్యంలో మహా విశాఖ నగరపాలక సంస్థ భీమిలి డివిజన్ అధ్యక్షులుగా ఒకటో డివిజన్ అధ్యక్షురాలుగా పరిమి భువనేశ్వరి (తాతా రవి) ప్రమాణస్వీకారం చేశారు.

కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర - జీకేవీధి: జీకేవీధి మండలం కేంద్రంలో బుధవారం అంగన్వాడీల సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహా కార్యదర్శి గడుతూరి సత్యనారాయణ మాట్లాడుతూ అంగన్వాడీలను ప్రభుత్వం రోడ్డున పడేసారని ఆగ్రహం వ్యక్తం చేసారు. గత 16 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే వీరి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

వైఎస్సార్ బీమాను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తూ బాధిత కుటుంబాలకు అందజేస్తున్న వైఎస్సార్ బీమాను సద్వినియోగం చేసుకోవాలని వైసీపీ నాయకులు కోరారు. మండలంలోని సొవ్వా పంచాయతీ పరిధిలో ఉన్న దేవుడువలస గ్రామానికి చెందిన వంతల ధనుర్జి అనే గిరిజనుడు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి బుధవారం బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బీమా పథకాన్ని గిరిజనులు వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్య క్రమంలో అరకు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ నర్సింగరావు, మాజీ సర్పంచ్ రాంప్రసాద్, పంచాయతీ సెక్రటరీ సద్దు, డిఏ నంద, వాలంటీర్లు తిరుపతి, గోపాల్, శుక్ర తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఐఓతో గీతం అవగాహన ఒప్పందం

విశాలాంధ్ర - మధురవాడ: దేశంలోని ప్రఖ్యాత సముద్ర పరిశోధన సంస్థలలో ఒకటైన నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫి (ఎన్ఐఓ) తో సంయుక్త పరిశోధనలు జరపడానికి, పరస్పర సహకారానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బుధవారం తేది: 27-12-2023న అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ మరియు శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహిత ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ సమక్షంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ మరియు ఎన్ఐఓ ఇన్‌ఛార్జి శాస్త్రవేత్త ప్రొఫెసర్ వి.వి.ఎస్.ఎస్.శర్మ అవగాహన ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. రెండు సంస్థలు మధ్య కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా సంయుక్త పరిశోధన ప్రాజెక్టులను నిర్వహించడం, విశ్వవిద్యాలయంలో పరిశోధకులకు ఎన్ఐఓ శాస్త్రవేత్తల మార్గదర్శకం వహించడం, గీతం అధ్యాపకులకు వర్క్‌షాప్‌లు, సదస్సుల నర్వహణలో సహకరించడం, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, సమాజహిత పరిశోధనలలో సంయుక్త అధ్యయనాలు చేపట్టాలని నిర్ణయించారు. కాగా ఈ సందర్భంగా గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ మాట్లాడుతూ విశాఖలో సముద్ర సంబంధ పరిశోధనలకు గల విస్తృత అవకాశాల దృష్ట్యా ఎన్ఐఓ మరియు సిఎమ్ఎఫ్ఆర్ఐ వంటి కేంద్ర పరిశోధన సంస్థల సహకారాన్ని తీసుకోనున్నామని తెలిపారు. గీతం బయోటెక్నాలజీ విభాగం అధిపతి డాక్టర్ పి.కిరణ్మయి మట్లాడుతూ గీతంలో దాదాపు 30 మంది అధ్యాపకులు సముద్ర అధ్యయనాలపై పరిశోధనలు జరుపుతున్నారని, 35 పరిశోధన ఫలితాలు పై పేటెంట్ హక్కులకు ధరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. అలాగే ప్రస్తుతం ఐదు భారీ పరిశోధన ప్రాజెక్టులు నిర్వహణలో ఉన్నాయన్నారు. గీతంలో ప్రారంభించనున్న బయోనెస్ట్ ప్రాజెక్టు వివరాలను ప్రొఫెసర్ ఎమ్.అనిత వివరించారు. కార్యక్రమంలో రీసెర్చి డవలప్‌మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు, ఎన్ఐఓ శాస్త్రవేత్త డాక్టర్ దామోదర్ బెల్లే షెనాయ్, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్ఠ చర్యలు

పోలీస్ శాఖ వార్షిక సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : జిల్లాలో మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పోలీసుశాఖ తీసుకున్న చర్యల ఫలితంగా దాదాపు రెండేళ్లుగా కేసులు తగ్గుతూ వస్తున్నాయని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున పేర్కొన్నారు. పోలీస్ శాఖ, నగర పోలీస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వార్షిక నేర సమీక్ష సమావేశం బుధవారం ఉదయం ఏయూ కన్వెన్షన్ సెంటరులో జరిగింది. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జునతో పాటు నగర పోలీస్ కమిషనర్ డా. ఎ. రవిశంకర్, జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ, డీసీపీలు పి. వెంకటరత్నం, కె. ఆనంద్ రెడ్డి, కె. శ్రీనివాసరావులు, రెవిన్యూ, జ్యుడీషియల్, ఇతర శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి కమిటీ సభ్యుల సూచనల మేరకు పోలీసు శాఖ తీసుకున్న చర్యల వలన మాదకద్రవ్యాల అక్రమ రవాణా అరికట్టడంలో, నివారించడంలో ప్రజలు, కళాశాల విద్యార్థుల్లో కూడా అవగాహన పెరిగినట్లు చెప్పారు. వి.ఎం.ఆర్.డి.ఏ, జి.వి.ఎం.సి., పోలీసు శాఖల సహకారంతో నగరంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రమాదాల సంఖ్య కూడా తగ్గినట్లు కలెక్టర్ తెలిపారు. దీనికి పోలీసు, ఇతర శాఖల సహకారం కూడా ఉందన్నారు. నగర పోలీస్ కమిషనర్ డా.ఎ. రవిశంకర్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రావ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి నిఘాతో పాటు పటిష్ఠ చర్యలు చేపట్టినట్లు చెప్పారు. నగర పోలీసు అధికారులు మరింత సమర్థవంతంగా పోలీసింగ్ చేయడానికి అవసరమైన విధానాల గురించి పేర్కొన్నారు. తమ శాఖ నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, ఈ ఏడాది కాలంలో నగరంలో లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, క్రైమ్ లపై ఆయా అధికారులతో విశ్లేషించిన ఆయన ఉత్తమ పోలీసింగ్ కోసం రాబోవు సంవత్సరంలో తీసుకోవలసిన చర్యలను వివరించారు. సమావేశంలో ఎస్.ఇ.బి అడిషనల్ ఎస్.పి బి.శ్రీనివాసరావు, ఉప రవాణా కమీషనర్ జి.సి.రాజ రత్నం, ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర రెడ్డి, ఎన్.హెచ్.ఎ.ఐ. ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రభాత్ రంజన్, డీఈవో కె. చంద్రకళ, సమగ్రశిక్ష ఏ.పి.సి శ్రీనివాసరావు, నగర ఏ.డి.సి.పిలు, ఏ.సి.పిలు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

వాలంటీర్ల సమస్యలపై సమ్మె చేస్తామనేది అవాస్తవం

వాలంటరీల సంక్షేమ సంఘం చింతపల్లి మండల అధ్యక్షుడు పరమేశ్వరరావు

విశాలాంధ్ర - చింతపల్లి : వాలంటరీల సమస్యలపై సమ్మె చేస్తామని వస్తున్న ప్రకటనలలో వాస్తవం లేదని వాలంటీర్ల సంక్షేమ సంఘం చింతపల్లి మండల అధ్యక్షుడు వేములపూడి పరమేశ్వర రావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వాలంటీర్ల వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని లేని పక్షంలో నెలవారి పెన్షన్ ల పంపిణీని నిలిపివేస్తామని, అప్పటికి సమస్యలు పరిష్కారం కాకపోతే సమ్మె బాట పడతామని వస్తున్న కథనాలలో వాస్తవం లేదన్నారు.రాష్ట్ర, జిల్లా, మండల వాలంటరీలు అటువంటి కథనాలను నమ్మి ఆందోళనకు గురికావద్దన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికలనుద్దేశించి వైకాపా ప్రభుత్వం అంటే గిట్టని కొంతమంది ప్రతిపక్ష పార్టీల వారు వారి రాజకీయ భవిష్యత్తునుద్దేశించి కుట్ర పూరిత ప్రకటనలు చేస్తున్నారని గుర్తుంచుకోవాలని, అటువంటి మోసపూరిత కథనాలు చూసి మోసపోకూడదని వాలంటీర్లకు ఆయన పిలుపునిచ్చారు. వేతనం పెంపు, ఉద్యోగ భద్రత విషయంలో వాలంటరీ వ్యవస్థ పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సానుకూలమైన ఆలోచన కలిగి ఉన్నారని, వాలంటీర్ల సమస్యలపై త్వరలో మంచి వార్త వెలువడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వాలంటరీ ల మధ్య ఐక్యతా భావం ఉందని దాన్ని పాడు చేయాలని ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని, ఇటువంటి కుతంత్రాలను తిప్పి కొట్టాలని వాలంటీర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. సమస్యలు పరిష్కరించండి అంటూ అల్లూరి జిల్లాలో ఎటువంటి సమ్మెలు, సమావేశాలు, ధర్నాలు, రాస్తారోలు నిర్వహించడం లేదని, సమస్యలుంటే నేరుగా ప్రభుత్వ పెద్దలను కలిసి పరిష్కరించుకుంటామే తప్ప ఎన్నికల ముందు ఆందోళన లు చేపట్టి, వాలంటీర్లుగా అవకాశం కల్పించిన ప్రభుత్వంపై పోరుబాట పట్టే ఉద్దేశం తమకు లేదన్నారు. ఈ విషయంలో జరుగుతున్న ప్రచారంపై వాలంటీర్లెవరు ఆందోళన చెందవద్దని, సమయపాలన పాటిస్తూ ఆలోచన చేయాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

సేవలకే ఆదర్శం డాక్టర్ బండారు సత్యనారాయణ

విశాలాంధ్ర - చోడవరం : ప్రముఖ వైద్యుడు గానే కాకుండా ప్రజా సేవలకే కేర్ ఆఫ్ అడ్రస్ గా నిలిచిన డాక్టర్ బండారు సత్యనారాయణ మూర్తి చోడవరం లో దశాబ్దానికి పైగా వైద్య సేవలు అందిస్తూ చిరకాల పరిచితులుగా,"మన డాక్టర్"గా ప్రజల హృదయాలను గెలుచుకున్న మహానేత అని వాసవి క్లబ్ అనకాపల్లి జిల్లా వైస్ గవర్నర్ శ్రీనాధు మధు(ఆర్టీవో మధు) అన్నారు. డాక్టర్ బండారు స్వగృహంలో బుదవారం జరిపిన విలేఖరుల సమావేశంలో మధు మాట్లాడుతూ జిల్లా వైద్య సంఘానికి అధ్యక్షుడైన బండారు సత్యనారాయణ రాజకీయ రంగ ప్రవేశం చేసి తన సేవలను మరింత విస్తరించారని తెలిపారు. ఆపన్నులకు అభయ హస్తం అందించే బండారు కు చోడవరం శాసన సభ్యత్వం తో నియోజక వర్గానికి సామాజిక సేవలు అందించాల్సిందిగా కోరారు. ఇప్పటికే అధికార పార్టీ పరిశీలనలో ఎమ్మెల్యే రేసులో బండారు ఉన్నట్లు ఆశావహం వ్యక్తం చేశారు. బండారు గెలుపు నియోజక వర్గానికే మలుపు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బండారు తో బాటు ప్రముఖ వ్యాపారవేత్త అడపా బ్రదర్స్, ముత్యాలు నాయుడు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - వి.మాడుగుల : జనసేన పార్టీ విశాఖ జిల్లా రూరల్ కమిటీలో మాడుగుల నియోజకవర్గం నుంచి వీరా సురేఖ, గుమ్మడి శ్రీరామ్‌లను అనకాపల్లి జిల్లా కార్యదర్శిలుగా, రొబ్బా మహేష్‌ను జిల్లా రూరల్ సంయుక్త కార్యదర్శిగా నియమించినట్లు మాడుగుల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త రాయపురెడ్డి కృష్ణ తెలిపారు. అనకాపల్లి జిల్లా కేంద్రంలో వీరి చేత ఉమ్మడి విశాఖ జిల్లా పంచకర్ల రమేష్ బాబు ప్రమాణ స్వీకారం చేయించారన్నారు. అతి త్వరలోనే మాడుగుల నియోజకవర్గం సంబంధించి నాలుగు మండలాలకి అధ్యక్షులను కూడా నియమకం జరుగుతుందన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ నాలుగు మండలాల నుంచి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

జీ సినిమాలులో చిరంజీవి ఇంద్ర చిత్రం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : తెలుగు టెలివిజన్ ఇండస్ట్రీలో అత్యంత ఆదరణ గల ఛానల్ గా నిలిచిన జీ తెలుగు వారం వారం సరికొత్త సినిమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ సినిమాలు మెగా బ్లాక్బస్టర్ మూవీ 'ఇంద్ర'తో ఈ ఏడాదిని ఘనంగా ముగించేందుకు సిద్ధమైంది. ఇంద్ర సినిమా విడుదలైఘనవిజయం సాధించి రెండు దశాబ్దాలు పూర్తయింది. మెగాస్టార్ చిరంజీవి, సోనాలీ బింద్రేజంటగా నటించిన యాక్షన్ ఎంటర్ టైనర్ ఇంద్ర, డిసెంబర్ 30న సాయంత్రం 6 గంటలకు జీ సినిమాలులో! ఎనిమిదేళ్ల తర్వాత మరోసారి బుల్లితెర ప్రేక్షకులను అలరించేందుకు జీ సినిమాలు వేదికగా ఇంద్ర సినిమా ప్రసారం కానుంది. వైజయంతీ మూవీస్సమర్పణలో బి.గోపాల్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ ప్యాక్డ్ చిత్రం ఇంద్ర. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద విడుదలై 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మరోసారి మెగాస్టార్ చిరంజీవి, సోనాలి బింద్రే నటించిన ఈ సినిమా విజయాన్ని అభిమానులు గుర్తు చేసుకుంటున్నారు.

వాడుకుని వదిలేయడం జగన్‌రెడ్డి నైజం : బుద్ధ నాగజగదీష్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : చెప్పేదొకటి, చేసేదొకటి- జగన్‌రెడ్డి పాలన విశ్వసనీయత లేనిదని అతని 57 నెలల పాలనలో ప్రజలకు స్పష్ట మైందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ,మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆరోపించారు. బుదవారం పార్లమెంట్ కార్యాల యంలో జరిగిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ. ఎత్తుకొని పెంచిన చిన్నాన్న ను రాజకీయాల కోసం అతి కిరాతకంగా హత్య చేసిన నేరస్తులను కాపాడుతున్న క్రూరమైన మనస్తత్వం కలిగిన జగన్ రెడ్డి అని విమర్శించారు. పులివెందుల శాసనసభ్యుడిగా, కడప పార్లమెంట్ సభ్యుడిగా అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలను మోసం చేశారని, స్టీల్ ప్లాంట్ 2023 డిసెంబర్ నాటికి ప్రారంభ మవుతుందని, అన్నమయ్య డ్యాం బాధితులని నెట్టేటి ముంచిన మోసగాడు జగన్ రెడ్డిని నాగ జగదీష్ ఎద్దేవా చేశారు. సొంత తల్లి విజయమ్మకు, చెల్లి షర్మిలకు నమ్మించి మోసం చేసిన వ్యక్తిని, తండ్రి ఆత్మగా పేరుపడ్డ కెవిపి రామచంద్రరావు, నీడగా ఉన్న సూర్యుడు నేడు జగన్ రెడ్డి వెంట లేరని, నమ్ముకున్న జైల్ మేట్ విజయ్ సాయి రెడ్డికి అన్యాయం చేశారని, నమ్మిన ఎమ్మెల్యేలకు ద్రోహం చేశారని, నమ్మి ఓట్లేసిన దళితులు, మైనా ర్టీలకు ద్రోహం చేసి, సిటిజెన్ బిల్లుకు పార్లమెంట్లో ఓటు వేయించిన ఘనుడిని నాగ జగదీష్ అన్నారు. ఎమ్మెల్యేలకు అభి.వృద్ధి నిధులు కేటాయించుకుంటా, వారికి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలలో లబ్ధి దారులు ఎంపికలో ప్రాతినిధ్యం లేకుండా తన సొంత సైన్యంగా వాలంటీర్లు వ్యవస్థను తీసుకువచ్చి ఎమ్మెల్యేల పరువు తీసారని, ప్రజలు సమస్యల కోసం తన దగ్గరకు వచ్చిన వారికి అభివృద్ధి నిధులు మంజూరు చేయడానికి అవకాశం లేకుండా చేశారని మండిపడ్డారు. ఇక సిపిఎస్ రద్దు హామీపై ఉద్యోగ, ఉపాధ్యా యులను నట్టేట ముంచారని, మద్య నిషేధం చేసి ఓట్లు అడుగు తానని నమ్మబలికి మద్యం ఆదా యాన్ని బ్యాంకులకు తాకట్టు పెట్టిన దేశంలో ఘనతకెక్కిన ముఖ్యమంత్రిగా పేరు సాధించారని, నాసిరకం మద్యం పోసి మహిళలు మాంగల్యాన్ని తెంచుతున్నారని, రైతు భరోసా కింద మే నెలలో ప్రతి సంవ త్సరం 12,500 ఇస్తామని చెప్పి రైతులకు ద్రోహానికి పాల్పడ్డారని, విద్యుత్ చార్జీల పెంచనని హామీ ఇచ్చి మాటతప్పి మడం తిప్పి? 64 వేల కోట్లు విద్యుత్ భారాలు విద్యుత్ వినియోగ దారులపై మోపారని, కరెంటు కోతలు పెట్టారని నాగ జగదీష్ అన్నారు. సమావేశంలో డాక్టర్ కే. కే.వి.ఎ నారాయణ రావు ,బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదం శెట్టి నీలా బాబు తదితరులు ఉన్నారు.

చౌడువాడలో ఆడుదాం ఆంధ్ర

విశాలాంధ్ర - కోటవురట్ల :చౌడువాడ గ్రామంలో సర్పంచ్ సేనాపతి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఆడదాం ఆంధ్ర క్రీడా పోటీలు ఉత్సా హంగా సాగాయి. బుధవారం ఆయన చౌడు వాడ గ్రామంలో క్రికెట్ కిట్టుని క్రీడాకారులకు అందజేసి ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు ఆడడం ద్వారా మానసిక ఉల్లాసం, పట్టుదల, ప్రశాంతత, ఏకాగ్రత, విషయ పరిజ్ఞానం కలిగి తద్వారా మనిషి ఉన్నత స్థానాలకు చేరగలుగుతాడన్నారు. గ్రామీణ ప్రాంతా యువతి యువకులలో దాగివున్న క్రీడా స్ఫూర్తిని, సృజనాత్మకతను వెలికి తీయడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ క్రీడా పోటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభలను చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ డిఎల్ నరసింహారావు, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

తప్పిన పెను ప్రమాదం

కొమ్మాది జంక్షన్‌లో 5 వాహనాలు ఢీ

విశాలాంధ్ర - పీఎం పాలెం : మధురవాడ ప్రాంతంలో కొమ్మాది జంక్షన్ వద్ద బుధవారం ఉదయం పెను రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పొగమంచు కారణంగా ఐదు వాహనాలు ఒకదాని కొకటి ఢీకొన్నాయి. ప్రైవేటు బస్సు, ట్యాంకర్, మూడు కార్లు ఢీకొని ప్రమాదం చోటుచేసుకుంది. అయితే ఈ ఘటనలో ప్రాణనష్టం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదం కారణంగా కొమ్మాది కూడలిలో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. దాదాపు అరగంట పాటు ట్రాఫిక్ స్తంభించుకోవడంతో వాహనదారులు ఇక్కట్లు పడ్డారు. ఉదయం కాలేజీలకు వెళ్లే బస్సులు పెద్ద ఎత్తున పేరుకుపోయాయి.

తర్లువాడలో ఆడుదాం ఆంధ్ర

విశాలాంధ్ర - అనందపురం : మండలంలోని తర్లు వాడ గ్రామంలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు ఉత్సాహ భరితంగా ప్రారంభ మయ్యాయి. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ బిఆర్‌బి నాయుడు ప్రారంభించి మాట్లాడారు. విద్యా ర్థులకు క్రీడలపై ఆసక్తి కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. అలాగే ఈ వేదిక ద్వారా ప్రతిభావంతులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఈ పోటీలు జరుగుతాయని చివరి దశలో విజేతలైన వారికి మెడల్స్ తో పాటు నగదు ప్రోత్సహకాలు కూడా అందజేయడానికి ప్రభుత్వం సంకల్పించింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి బాసటగా మామిడిలోవ నాయకులు

విశాలాంధ్ర - అనందపురం : ఆనందపురం మండలంలో మామిడిలోవ పంచాయతీ పరిధిలో ప్రమాదవ శాత్తు ఇటీవల మృతి చెందిన (లేటు) బలిరెడ్డి నాగేశ్వరరావు, వారి సతీమణి ఆదిలక్ష్మికు, అలాగే దిబ్బమీద పాలెం గ్రామానికి చెందిన (లేటు) మల్లేశ్వరరావు వారి భార్య గణపతికి ఇరువురు కుటుంబానికి 10వేలు రూపాయలు చొప్పున తక్షణ సహాయం కింద కుటుంబానికి అందించి మిగతా సేకరించిన విరాళాన్ని నామిని ఎకౌంటుకు జమ చేయడం జరుగుతుందని ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ వైసిపి అధ్యక్షులు బలిరెడ్డి మహేష్, డోలా దేవుడు, సచివాలయం కన్వీనర్ నాగేశ్వరరావు గోవింద రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

గోవింద్ పట్నాయక్‌ను అభినందించిన ఎంపీ నందిగం సురేష్

విశాలాంధ్ర - పెందుర్తి : 2024లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మళ్ళీ అధికారంలోకి రావాలని కోరుతూ హనుమాన్ మాల ధరించి దీక్ష చేపట్టిన వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద పట్నాయక్ ను బాపట్ల ఎంపీ నందిగం సురేష్ అభినందించారు బుధవారం ఉదయం బాపట్ల నివాసంలో ఎంపీ సురేష్ ని కలిసిన గోవింద్ పట్నాయక్ విశాఖ జిల్లా రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చించారు అలాగే తాను చేపట్టిన దీక్ష గురించి వివరించారు. వచ్చే శివరాత్రి నాడు ఇదుపులపాయలో గల గండి ఆంజనేయ స్వామి ఆలయం వద్ద దీక్ష విరమిస్తానని ఎంపీకి వివరించారు వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని పట్నాయక్ ధీమా వ్యక్తం చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబ పట్ల గోవింద పట్నాయక్ గల అభిమానానికి ఎంపీ నంది సురేష్ అభినందనలు తెలియజేశారు. గోవింద పట్నాయక్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

మహిళా శక్తి ఆటో రిక్షాలతో ఉన్నతి

డిప్యూటీ సీ.ఎం. బూడి ముత్యాలనాయుడు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ఉన్నతి పథకంలో మహిళా సంఘాల ద్వారా పేద ఎస్సీ మహిళలకు వడ్డీలేని ఋణాలనిచ్చి, వారికి స్థిరమైన జీవనో పాధి కల్పించడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గొప్ప ఆలోచన అని డిప్యూటీ సీ.ఎం. పంచాయతీరాజ్ మంత్రి బూడి ముత్యాలనాయుడు చెప్పారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం వద్ద డి.ఆర్.డి.ఎ. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఎం.పీ. డాక్టర్ బి.వి. సత్యవతితో కలిసి జిల్లాలోని 9మంది ఎస్సీ మహిళలకు ఆటోలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న పథకాలను అందరూ వినియోగించుకోవాలని కోరారు.లబ్ధిదారులు వాహనం ఖరీదులో 10 శాతం చెల్లించగా మిగిలిన 90 శాతం ఋణము వడ్డీ లేకుండా మంజూరు చేసారన్నారు. జిల్లాలో 9 మండలాలలో 9 మంది మహిళా సభ్యులకు రూ.24,60,524 లు అప్పుగా ఒక్కొక్కరికి రూ. 3,03,434ల విలువైన ఆటోను ఇవ్వడం జరిగిందన్నారు. దీని వలన మహిళలు ఆర్థిక స్వావలంబన కలిగి తమ కుటుంబానికి తమ వంతు సహకారం అందిస్తారని చెప్పారు. ఎంపీ డాక్టర్ బి.వి.సత్యవతి ఆటోలు తీసుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎంపీ సత్యవతి రిబ్బను కత్తిరించగా డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు జెండా ఊపి ఆటోలను ప్రారంభించారు. మహిళా డ్రైవర్లు ఆటోలను నడిపి చూపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, డిఆర్‌డిఎ పీడీ శచీదేవి, గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి మంజులవాణి, ఏపీడి డైజీ పాల్గొన్నారు.

విజయవంతంగా భారత్ సంకల్పయాత్ర వికసిత్ భారత్

విశాలాంధ్ర - చింతూరు : సంకల్పయాత్ర ఆరో రోజు ఏజి కోడేరు గ్రామ పంచాయతీ, ఉలుమూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంకల్ప యాత్ర నాలుగు మండలాల కన్వీనర్ సోడి రమేష్ కో కన్వీనర్ నోముల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు డివివియస్ రమణారెడ్డి (చిట్టిబాబు) మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారు ప్రవేశపెట్టిన అటువంటి ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని ప్రతి ఒక్క గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సెక్రెటరీ మరియు సచివాలయం కీలక శాఖలో ఉన్నటువంటి సిబ్బంది మరియు ఇంక్లూడింగ్ చేసినటు వంటి డిపార్ట్మెంట్స్ అధికారుల ద్వారా సంక్షేమ పథకాలను తెలుగు తెలియజేయడం జరిగింది అందులో భాగంగానే ఏసీ కోడేరు గ్రామపంచాయతీలో సుమారుగా జల్జీవన్ మిషన్స్ ద్వారా 16 లక్షల రూపాయల ద్వారా ఇంటింటికి నీటి కొళాయి సదుపాయం ఏర్పాటు చేయడం అదేవిధంగా ఉలుమూరు గ్రామపంచాయతీకి జల్జీవన్ మిషన్స్ ద్వారా 25 లక్షల రూపాయలు ఏర్పాటు చేసి ఇంటింటికి నీటి సదుపాయం కల్పించడం రెండు గ్రామపంచాయతీల్లో నరేంద్ర మోడీ గారి ప్రవేశపెట్టినటువంటి ఆయుష్మాన్ భారత్ యోజన ద్వారా సుమారుగా 12 వందల మంది వరకు ఆయుష్మాన్ కార్డ్స్ ఏంది ఈ యొక్క ఆయుష్మాన్ కార్డ్స్ ద్వారా దేశంలో ఉన్నటువంటి గవర్నమెంట్ హాస్పిటల్స్ ఏ కాకుండా ప్రైవేట్ హాస్పిటల్ కి అయిన వెళ్లి ఐదు లక్షల రూపాయలు వరకు ఫ్రీగా ట్రీట్మెంట్ చేయించుకోవటానికి కల్పించడం అదేవిధంగా రెండు గ్రామపంచాయతీల్లో ఉన్నటువంటి ప్రజలు అసంఘటిత కార్మిక ఈ శ్రమ కార్డ్స్ ని సుమారుగా 15 వందల మందికి పైగా సచివాలయంలో కార్డ్స్ ను చేయించుకునే లబ్ధి పొందడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ మండల నాయకులు కట్టం ముత్తయ్య ,సఫలం వీర్రాజు, సబలం ముత్తయ్య పాల్గొనడం జరిగింది.

నాలుగేళ్ళయినా ప్రారంభానికి నోచుకోని అంగన్వాడీ సెంటర్

విశాలాంధ్ర - దేవీపట్నం : వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్మాణానికి అడుగులు వేసిన అంగన్వాడీ సెంటర్ ఏళ్ళు గడుస్తున్నా అసంపూర్తిగా మిగిలి ప్రారంభానికి నోచుకోక పోవటం సర్వత్రా విమర్శలకు తావిస్తుంది . దేవీపట్నం మండలం శరభవరం పంచాయితీ లోని ఉప్పయ్య పాలెం గ్రామంలో 2021 లో పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా నిర్మాణానికి అడుగులు వేసింది .ఏళ్ళు గడుస్తున్నా నిర్మాణం పూర్తి కాక అసంపూర్తిగా మిగిలింది .ఆ గ్రామంలో అంగన్ వాడీ కి చిన్నారులు ఆ పంచన ఈ పంచన తల దాచుకుంటూ వారికి అందాల్సిన సదుపాయాలకు అందనంత దూరంలో ఉన్నారు .ఇప్పటికైనా సంభందిత అధికారులు చొరవ చూపి ఇప్పటికైనా పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తి చేసి చిన్నారులకు నీడ చేకోర్చాలని పలువురు కోరుతున్నారు .

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

విశాలాంధ్ర - భీమిలి : భీమిలి వెల్లి వీధి మస్టర్ పాయింట్ నుండి జివిఎంసి భీమిలి చిన్న బజార్ మీదుగా జూనియర్ కాలేజ్ మీదగా గంటస్తంభం చేరుకొని గంటల స్తంభం నుంచి భీమిలి జోనల్ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగినది అనంతరం బీఎంసీ కార్యాలయం వద్ద ధర్నా చేయడం జరిగినది కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని గత సంవత్సర కాలం నుండి ప్రభుత్వానికి వివిధ రూపంలో విన్నవించుకున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన కార్మికులు తప్పనిసరి పరిస్థితిలో 26 తేదీ నుండి అనగా ఈ రోజు నుండి సమ్మె చేయడం జరిగినది సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ కార్మికుల యొక్క న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని గత సంవత్సరం కాలం నుండి నిరసన తెలియజేసినప్పటికీ పట్టించుకోకపోవడం సిగ్గుచేటు మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల అందరిని పర్మినెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని నీటి సరఫరా యు జి డి కార్మికులకు స్కిల్ సెమిస్కిల్డ్ అమలు చేయాలని డ్రైవర్ల మలేరియా వెటర్నరీ కార్మికుల కు హెల్త్ అల్వెంసులు ఇవ్వాలని కార్మికుల వారసత్వ పోస్టులు కార్మికుల పిల్లలకి ఇవ్వాల నీ మున్సిపల్ కార్మికులు రిటైర్మెంట్ గ్రాట్యుటి ఇవ్వాలని మొదలగున డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని లేనియెడల పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు రాజు శ్రీను సన్నీ సురేష్ నాయకులు సిఐటి నాయకులు రవ్వ నర్సింగరావు రాజేష్ మొదలుకొని నాయకులు పాల్గొన్నారు

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన అంగన్వాడీలు

విశాలాంధ్ర - గంగవరం : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్ల సంఘం పిలుపు మేరకు చేపట్టిన సమ్మె నేటితో 16వ రోజుకు చేరింది. ఈ సందర్భంగానే మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు స్థానిక ఎమ్మెల్యే ధనలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. అనంతరం దిగా సమ్మె శిబిరానికి చేరుకొని నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చర్చలకు పిలిచినప్పటికీ అవి సఫలం కాలేదని అయింది వారన్నారు. పాము గుంతమ్మ కోరికలు ప్రభుత్వాన్ని కోరడం లేదని న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్నామని ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసరాలు పెరుగుతున్న ఈ సమయంలో కనీస వేతనం అడగడం నేరమా అని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కొర్రపు రాణి, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్ల సంఘం మండల అధ్యక్షురాలు కే నాగదేవి, సెక్టార్ నాయకులు శిరీష, సోమలమ్మ, పంపు రెడ్డి రమణ, వెంకాయమ్మ, మండలంలోని అందరు అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

ఏ.పి.భూ హక్కుల చట్టం 27/ 2023 తక్షణం రద్దు చేయాలి

న్యాయవాదుల దీక్షలకు మద్దతు తెలిపిన టీడీపీ జనసేన

విశాలాంధ్ర - చోడవరం : ఏ.పి. భూ హక్కుల చట్టం 27/2023 ను తక్షణమే రద్దు చేయాల్సిందిగా డిమాండ్ చేస్తూ చోడవరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గడిచిన వారం రోజులుగా స్థానిక కోర్టు వద్ద దీక్షలకు దిగిన న్యాయవాదుల నిరవధిక సమ్మెకు బుధవారం టి.డి.పి., జనసేన పార్టీలు సంఘీభావం తెలియజేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాండ్రెగుల డేవిడ్ మాట్లాడుతూ రాజ్యాంగ పరమైన భూ హక్కులను కాలరాసే కొత్త చట్టాలు వలన అమాయక రైతాంగం మోసపోతారు అని తెలిపారు. టి.డి.పి, జనసేన నేతలు బత్తుల తాతయ్య బాబు, పి.వి. ఎస్.ఎన్.రాజు లు మాట్లాడుతూ భూ యజమానుల హక్కులను కాలరాసే చట్టాలు, సంస్కరణలు రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి లేదన్నారు. దీని కారణంగా అమాయకులైన అన్నదాతలు మోసపోతారని తెలియజేసారు. సంస్కరణల పేరుతో అన్నదాతలను మోసం చేసి, భూ ఖబ్జాలకు తెర తీసే ప్రయత్నం చేస్తే మరో ప్రజా పోరాటం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి గొర్లే కృష్ణ వేణి, జి.పి.సత్యనారాయణ, న్యాయవాదులు పాల్గొన్నారు.